నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | జూలై 26, 2024 | www.navatelangana.com

లక్ష్య సాధన కోసం నిర్వీరామంగా కృషి చేయాలి

- పీ.యూ రిజిస్టర్ మధుసూదన్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉన్నత చదువులలో చేరిన ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని, దాన్ని సాధనకు నిర్వీరామంగా కృషి చేయాలని పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాలలో కొత్తగా ఢిల్లీలో చేరిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ మాట్లాడుతూ మీ తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపు వచ్చే విధంగా మీ చదువు కొనసాగాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని, సమయాన్ని వృథా చేయకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొండస్వామి, వివిధ విభాగాల అధిపతులు, కొత్తగా చేరిన విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

- పదవీ కోల్పోయిన దోరేపల్లి లక్ష్మీ రవీందర్



జడ్చర్ల : జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ పై సొంత పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం గురువారం నెగ్గింది. దీంతో జడ్చర్ల తొలి మున్సిపల్ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మి చైర్ పర్సన్ పదవిని కోల్పోయారు. జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు తమ సొంత పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఆర్డీఓ నవీన్ కుమార్ ఆధ్వ ర్యంలో అవిశ్వాస బల నిరూపణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలో 27 మంది కౌన్సిలర్ల కు గాను చైర్పర్సన్ మినహా 26 మంది కౌన్సిలర్లు అవిశ్వాస సమావేశానికి హాజరై చైర్పర్సన్‌కు వ్యతిరేకంగా 26 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి అనుకూలంగా తమ చేతులను ఎత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్పర్సన్ లక్ష్మీ పై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో నవీన్ కుమార్ ధృవీకరించారు. తదుపరి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ఖేదం ..మోదం

- నిరాశ మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్
- భారీ ప్రాజెక్టులకు నిధులు కరువు
- ఆరు గ్యారెంటీల పై నీలి నీడలు
- అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సాధించాలి
- రాజకీయ పార్టీల నాయకులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 2,91,191 కోట్లు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయం వంటి వివరాలను వెల్లడించారు. అలాగే, బడ్జెట్‌లో ఏ పథకానికి ఎంత నిధులు కేటాయించారు.. ఈ శాఖకు ఎన్ని నిధులు కేటాయించారనే వివరాలను బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ రూ.2,91,191 కోట్లు ఇందులో అనేక శాఖలకు బడ్జెట్ను విడివిడిగా ప్రకటించారు. ప్రతిసారి లక్షల్లో బడ్జెట్ కేటాయించి అమలులో మాత్రం కేటాయింపులను ఖర్చు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయి. వ్యవసాయ రంగానికి అత్యధిక బడ్జెట్ కేటాయించినప్పటికీ నిర్దిష్టంగా ఏ రంగానికి ఎంత కేటాయించాలో వివరాలు చెప్పలేదు. రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు, మూలధన వ్యయం రూ.33,487 కోట్లు, తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,47,299 ఉంది. తెలంగాణ ఏర్పాటు నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పు రూ. 75,577 కోట్లు , ఈ ఏడాది డిసెంబర్ నాటికి అప్పు రూ. 6.71 లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 42 వేల కోట్ల బకాయిలకు వడ్డీ చెల్లించినట్లు తెలిపారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 72,659, హా ర్టికల్చర్ రూ. 737, పశు సంవర్ధక శాఖకు రూ. 19,080.లు కేటాయించినప్పటికీ సబ్సిడీలు యంత్ర పరికరాల విషయంలో ఎలాంటి వివరాలు లేకపోవడం రైతులను నిరాశపరిచింది.మహాలక్ష్మి ఉచిర రవాణాకు రూ. 723, గృహజ్యోతికి రూ. 2,418 లు ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ రూ. 3,836 కోట్లు కేటాయించారు.

పంచాయతీ రాజ్ రూ. 29,816లు, మహిళా శక్తి క్యాంటిన్ - రూ. 50

హైదరాబాద్ అభివృద్ధికి రూ. 10,000 పొట్ట నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీ - రూ. 3,000, హెచ్ఎండీఏ - రూ. 500, మెట్రో వాటర్ - రూ. 3,385, హైడ్రాకు రూ. 200, ఏయిర్పోర్ట్‌కు మెట్రో - రూ. 100, ఓఆర్ఆర్‌కు రూ. 200, హైదరాబాద్ మెట్రోకు రూ. 500, ఓల్డ్ సిటీ మెట్రో - రూ. 500, మూసీ అభివృద్ధి - రూ. 1,500, రీజినల్ రింగ్ రోడ్డు - రూ. 1,500, స్త్రీ, శిశు సంక్షేమం - రూ. 2,736,ఎస్సీ, ఎస్టీ సంక్షేమం - రూ. 17,000, మైనారిటీ సంక్షేమం - రూ. 3,000, బీసీ సంక్షేమం - రూ. 9,200,

వైద్య ఆరోగ్యం - రూ. 11,468, విద్యుత్ - రూ. 16,410, అడవులు, పర్యావరణం - రూ. 1,064, ఐటికి రూ. 774, నీటి పారుదల - రూ. 22,301, విద్య - రూ. 21,292, హెూంశాఖ - రూ. 9,564, ఆర్ అండ్ బీ రూ. 5,790 కోట్లు కేటాయించారు. విద్యకు అత్యల్పంగా ఏడు శాతం నిధులు కేటాయిస్తే మల్టీ గ్రేట్. పాఠశాలల నిర్మాణం ఎలా సాధ్యమని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీలకు రూ.9000 కోట్లు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

భారీ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు ఏవి..?



రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి బాటలు వేస్తుందనుకున్నాం. ముఖ్యంగా భారీ ప్రాజెక్టులకు నిధులపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. కేటాయింపులు భారీ ప్రాజెక్టులు అమలు అయ్యేలా లేవు. నెట్టెంపాడు ఆర్డీఎస్ తుమ్మెళ్ళ ప్రాజెక్టులకు నిధులు కరువైనాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి వెనుకబడిన గద్వాల జిల్లా పై కనికరించి నిధులు కేటాయించాలని కోరుతున్నాం.

- బీరం హర్షవర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే, కొల్లాపూర్.

నిరాశ కలిగించిన రాష్ట్ర బడ్జెట్ ..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ అనేక రంగాల వారిని నిరాశపరిచింది. ఏ ఒక్క రంగానికి న్యాయం జరగలేదు. రుణమాఫీ రైతుబంధు వంటి ప్రాధాన్యత కలిగిన పథకాల ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల వారికి బడ్జెట్లో సమ ప్రాధాన్యత కల్పించలేదు. గత ప్రభుత్వం దూర దృష్టితో చేపట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా అమలు చేయడం లేదు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాల అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేనిచో ప్రజాక్షేత్రములో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు.

- వెంకటస్వామి, సీపీఎం జిల్లా కార్యదర్శి గద్వాల.

నిరాశ మిగిల్చిన బడ్జెట్ ..



నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీ, ఎస్టీ , బీసీలకు నిరాశే మిగిల్చింది. పాలమూరు రంగారెడ్డి తుమ్మిళ్ల ఆర్డీఎస్ వంటి భారీ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమయ్యే నిధులను కేటాయించకుండా ఏడు శాతం కేటాయించడం దారుణం . ఒకవైపు మల్టీ గ్రేడ్ పాఠశాలలంటూ మరోవైపు విద్యారంగానికి అత్యల్పంగా నిధులు కేటాయించారు . వైద్య రంగానికి మూడు శాతం వ్యవసాయ రంగానికి 24% నిధులు కేటాయించారు. భారీ పథకాలకు అత్యల్ప నిధులు కేటాయిస్తే సంక్షేమ పథకాలు ఏలా పూర్తవుతాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను పునరాలోచించి ప్రాధాన్యత కలిగిన రంగాలకు నిధులు కేటాయించాలి.

- ఏ.రాములు , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి , మహబూబ్‌నగర్.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌తో.. ఆరు గ్యారంటీలు సాధ్యం కాదు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ హామీలకు నెరవేర్చేదిగా లేదు. ముఖ్యంగా పూర్తిస్థాయి బడ్జెట్లో ఆరోగ్యారెంటీల ఊసే లేదు. ప్రధాన రంగమైన వ్యవసాయం సబ్సిడీ విత్తనాలు స్పిన్కర్లు యాంత్రికరణం వంటి విషయాలపై దృష్టి సారించలే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ కేటాయింపులు చేయాలి.

- వార్ల వెంకటయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు

ఈఎస్ఐ ఆస్పత్రిలో .. మౌలిక వసతులు కల్పించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎంతోమంది కార్మికులకు ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా ఉపయోగపడే ఈఎస్ఐ ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి ఇప్పుడు మూర్తి డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈఎస్ఐ ఆస్పత్రిని సర్వే చేశారు . ఈ సందర్భంగా పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. కార్మికులకు అందుబాటులో ఉంచాల్సిన ఆస్పత్రిను పట్టణ శివార్లలోకి పెట్టడం సరైనది కాదని, ఆస్పత్రి ఎక్కడ ఉన్నది కూడా బోర్డులు కూడా లేనటువంటి పరిస్థితి నెలకొన్నదని అన్నారు.. ఆసుపత్రిలో కనీస వసతులు పేషెంట్లకు బాత్రూం, లెట్రిన్స్ కూర్చోవడానికి హాలు కూడా లేవని, సిబ్బందికి తగిన రూంలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుకైన ఒక ఇంటిలో ఆసుపత్రి నిర్వహణ చేస్తున్నారని ఆసుపత్రికి వచ్చే రోగులు తెలిపారు. ఈఎస్ఐ ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ఒకరు మాత్రమే విధుల్లో ఉంటున్నారని, మరొకరు విధుల్లోకి రావడం లేదని తెలిపారు. ఈ ఆస్పత్రిలో సమయపాలన లేదని, వారు ఇష్టం వచ్చినప్పుడు తెరావడం, మూయ డం. నిర్వహణ సక్రమంగా లేదని, ఫార్మసీ నిర్వహణ, అలాగే థైరాయిడ్, ఈసీజీ, ఎక్సరే పరీక్షలు కూడా చేయడానికి యంత్రాలు లేవని, కార్మికులు వాపోయారు . లేడీ కార్మికులను వారి వ్యాధుల గురించి చెప్పుకోవడానికి లేడీ డాక్టర్ కూడా లేదని, 16 మంది సిబ్బంది ఉన్న నిర్వాహణలో లోపాలు ఉన్నాయని కార్మికులు సీఐటీయూ బృందానికి తెలిపారు. తక్షణమే ఆసుపత్రిని జిల్లా కేంద్రంలోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఆఫీసుల్లోకి మార్చాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పరీక్షలు, అన్ని రకాల మందులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిల్లే గోపాల్, చంద్రకాంత్ రాజ్ కుమార్లు సర్వే నిర్వహించినట్లు తెలిపారు

హీమోఫిలియా బాధితులకు మెరుగైన వైద్యం

- ప్రొఫెసర్ డాక్టర్ నజ్మా



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హిమోఫిలియా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తామనిప్రభుత్వ జిల్లా వైద్యశాల జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నజ్మా తెలిపారు. గురువారం హీమోఫిలియా వేల్ఫేర్ సొసైటీ మహబూబ్‌నగర్ జిల్లా వారు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి బాధితులు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. శరీరంలో అంతర్గత రక్తస్రావం జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటాస్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సామాజిక బాధ్యత కింద సమకూర్చిన దాదాపు 7 లక్షల విలువైన ఫ్యాక్టర్ 8 ఇంజక్షన్ లను 30 మంది హీమోఫిలియా బాధితులకు పంపిణీ చేశారు. బాధితులకు ఇనిబిటర్ స్క్రినింగ్ పరీక్షలు నిర్వహించారు. వ్యాధిబాధితులకు గాయాలు కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ గణేష్ ,పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ నాగేష్, డాక్టర్ శ్రీపాల్ హీమోఫిలియా లక్షణాలు, సకాలంలో చేపట్టాల్సిన వైద్యంపై వివరించారు. బాధితులకు ప్రభుత్వం జారీ చేసిన ఆర్ పీడబ్ల్యూ 2016 ప్రకారంగా దివ్యాంగ సర్టిఫికెట్లు జారీ చేయాలని జిల్లా హీమోఫిలియా సొసైటీ కార్యదర్శి సతీష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో హీమోఫిలియా హైదరాబాద్ సొసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, జిల్లా హీమోఫిలియా సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, సతీష్ కుమార్ ఇంటాస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ అసోషియేట్ కరుణాకర్,కౌన్సిలర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉర్సే షరీఫ్ వేడుకలు

- దర్గా ముతవల్లీ షేక్ సైఫోద్దీన్ ఖాద్రీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం రామయ్యబౌలీలో శుక్రవారం హజ్రత్ షేక్ రఫియోద్దీన్ షా ఖాద్రీ దర్గా, షేక్ అబ్దుల్ రెహమాన్ హుస్సేన్ షా ఖాద్రీ షర్పీ ఉర్సును ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేక్ బుర్హాన్ ఖాద్రీ షర్పీ తెలిపారు. రాత్రి 7 గంటలకు గంథోత్సవ వేడుకలు ఉంటాయని , ధరలను ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు.రాత్రి 8 గంటలకు అల్మాస్ ఫంక్షన్ హాల్ లో 9వ ధార్మిక సభ ఉంటుందని పేర్కొన్నారు. సభలో హైదరాబాద్ కు చెందిన మహ్మద్ రఫీయోద్దీన్ హుస్సేని, మహ్మద్ మహమూద్ హుస్సేని, కాజం మొహియుద్దీన్ మహ్మద్ అబ్దుల్ మొయిజ్, అబ్దుల్ మొహిమిన్, ఇస్తేకార్, కర్నూల్ కు చెందిన హుస్సేని పీర్ హుస్సేని తదితర ధార్మిక వేత్తలు పాల్గొని సందేశాలు ఇస్తారని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు ఘన నివాళి



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల మండల కేంద్రంలోని బీసీ సేన కార్యాలయంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లా డుతూ ఎర్ర సత్యం ఎమ్మెల్యేగా కొంత కాలమేపనిచేసినా జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేశారని, నిరుపేదల పక్షానా నిలిచిన సంఘసేవకుడని ఆయన సేవలను కొనియాడారు. బీసీసేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, జిల్లా నాయకులు గోపాల్, మాచారం శ్రీనివాస్, నియోజవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి గోనెలరాధాకృష్ణ ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్రాజ్, నాగయ్య, వెంకటేష్, రాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ..

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 67వ జయంతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. చికూరి శివ అధ్యక్షతన నిర్వహించిన సభను ఉద్దేశించి పాలమూరు ముద్దుబిడ్డ ఎంతోమందికి బాట చూపిన వ్యక్తి అని, మాజీ సింగిల్ విండో చైర్మన్ పిట్టల మురళి తెలుగు సత్తయ్య మాజీ సర్పంచ్ రేణుక మాట్లాడారు. కార్యక్రమంలో చికూరి శివ, వీడియో శ్రీనివాస్, కె.శాంతయ్య, బత్తుల నర్సింలు, చంద్రమౌళి, ఎడ్ల బాబన్న,కటమోనిబాలు, లక్ష్మమ్మ గడ్డిపండు, మురళీకృష్ణ పండ్లసశేకర్,అనంత కిషోర్,రాఘవేందర్, శ్రీనివాసులు రాధా కృష్ణ టవర్ శివ, పద్మా కృష్ణ,వెంకటేష్ మేస్త్రీ శ్రీను గోనెలరాము, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

ఇష్టం లేని పెళ్లికి వచ్చిన పెళ్లికొడుకు కేసీఆర్ : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇష్టంలేని పెళ్లికి వచ్చిన పెళ్లి కొడుకు కేసీఆర్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బడ్జెట్ సమావేశాల అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు చూడలేమనుకొన్నది చూడరు అనుకున్నది తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు వీక్షించారని అన్నారు. మాట్లాడానికి వీలు లేదని మీడియా పాయింట్ నే బహిష్కరించి నిషేధించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని, అదే మీడియా పాయింట్ వద్ద కేసీఆర్ బడ్జెట్‌పై మాట్లాడడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఎట్లా ఉండాలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైందని చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజాసంక్షేమం కోసం, రైతు బాగు కోసం, మహిళా అభివృద్ధి కోసం, విద్యా, వైద్యం బలోపేతం కోసం, యువత నైపుణ్యం శిక్షణ పెంచుట కోసం ఒకటేమిటి ప్రతి ఒక్కరికి మేలుచేసే గొప్ప బడ్జెట్ ఇది అని స్పష్టం చేశారు. ఒక్కొక్క పథకానికి ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టినాం మిగతా నెలలో ఎంత ఖర్చు పెట్టబోతున్నామని స్పష్టంగా పారదర్శకంగా ఉపముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెరిచిన పుస్తకంగా తెలంగాణ ప్రజల ముందు ఉంచారని పేర్కొన్నారు. తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగ చేయడానికి రూ. 72,000 కోట్లను కేటాయి ంచడం దేశంలో ఏ ప్రభుత్వమైనా ఇప్పటివరకు ఇచ్చిందో లేదో తెలియదు కానీ మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇదే తొలిసారి అని స్పష్టం చేశారు. వెనుకబడిన తరగతుల కోసం గత బీఆర్ఎస్ పాలనలో రూ.29 వేల కోట్లు ఖర్చు చేసింది 10 సంవత్సరాల్లో , మొదటి సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పదివేల కోట్లు కేటాయిం చిందని , మైనార్టీల సంక్షేమంపై గతంలో కేసీఆర్ ఎన్నో గొప్పలు చెప్పిండు కానీ గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పాలనలో ఖర్చు పెట్టింది కేవలం రూ.11000 కోట్లు మాత్రమేనని మొదటి సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది రూ.3000 కోట్లు అని గుర్తు చేశారు. దళిత బంధుపై మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకుంటున్నారు కదా అని ఆరోపణలు చేసిన కెసిఆర్ మరి కమిషన్లు తినే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థించదని అందుకే కమిషన్ల తినే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేస్తుందని ప్రశ్నించారు. అందరికీ కూడా ఆరు గ్యారెంటీ ల ద్వారా ప్రతి ఇంటికి ఉపయోగపడే విధంగా ప్రతి పథకాన్ని ఎటువంటి కమిషన్లకు లేకుండా మధ్యవర్తిత్వం, దళారులు లేకుండా చేరవేసే విధంగా విధులు కేటాయించామని సంక్షేమానికి కనివిని ఎరుగని రీతిలో రూ.47 వేల కోట్ల బడ్జెట్ కేటాయించామని తెలిపారు. రైతు భరోసా చేయూత ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రతి అర్హునికి అందజే యాలన్నదే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.



నెలలు నిండని కవలలకు కృతిమ శ్వాసతో జీవం

- సుశ్రుత ప్రజా వైద్యశాల చిల్డ్రన్ కేర్ డాక్టర్ ప్రియాంక



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నెలలు నిండకుండా పురిటి నొప్పులతో మా ఆస్పత్రికి వచ్చిన మహిళకు ఆపరేషన్ చేసి ఇద్దరు కవలలను కృత్రిమ శ్వాస అందించి జీవం పోసినట్లు సుశ్రుత ప్రజా వైద్యశాల చిల్డ్రన్ కేర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో డిశ్చార్జి అవుతున్న ఇద్దరు కవలలు వారి తల్లిదండ్రులతో కలిపి పత్రిక విలేకరులతో మాట్లాడారు. నవాబుపేట మండలం మరికల్ గ్రామానికి చెందిన సుమలత భర్త బాల రాజుతో కలిసి మే 13వ తేదీన పురిటి నొప్పులతో ఇబ్బందుపడుతూ సుశ్రుత ప్రజా వైద్యశాల ఆసు పత్రిలో చేరిందని తెలిపారు. 7 నెలల గర్భిణి ప్రస వం చేస్తే పిల్లలు బతకడం కష్టమని తెలిసి మా దగ్గర ఉన్న అధునాతన వైద్య సదుపాయాలను దృష్టిలో పెట్టుకొని ఆమెకు ఆపరేషన్ చేసినట్లు వెల్లడి ంచారు. ఏడు నెలలకు పుట్టిన పాపకు బరువు 800 గ్రాములు మగ బిడ్డ బరువు కేజీ 20 గ్రాములు మాత్రమే ఉన్నదని తెలిపారు. ఆ సమయంలో ఆ ఇద్దరు బిడ్డల శ్వాస తీసుకోవడం సాధ్యం కాదని తెలి పారు. అత్యధిక వైద్య పరికరాలు ద్వారా ఆక్సిజన్ పెట్టి ఊపిరితిత్తుల నేరుగా ప్రతిమ శ్వాస అందిం చినట్లు వెల్లడించారు..9 నెలలు తల్లి గర్భంలో ఉండి పెట్టిన పిల్లలకు నెలలు ఉండకుండా పుట్టిన పిల్లలకు అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పాన్నమవుతాయని వెల్లడించారు. తల్లి పాలు కూడా ఈ పిల్లలు తీసుకోలేరని అన్నారు. తల్లిదండ్రులను దగ్గర ఉంచుకొని వెచ్చని వారి ఒడిలో బయట నుంచి అన్ని అందించి ప్రతిరోజు వారి ఎదుగుదలను ఇలాంటి ఇతర వ్యా ధులు చూడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని వారిని బతికించినట్లు వెల్లడించారు. 7 రోజులు వెంటి లేటర్ పై ఉంచి తరువాత 12 రోజుల తర్వాత ఆక్సి జన్ అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ఇద్దరు కవలలు తల్లిపాలు తాగుతూ ఆరోగ్యంగా ఉన్నారన్నారు. మా ఆస్పత్రిలో రెండు నెలల 15 రోజుల పాటు వారిని దినదిన అభివృద్ధి చేస్తూ శుక్రవారం. డిశ్చార్జి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మగ బిడ్డ బరువు రెండు కిలోల 20 గ్రాములు, ఆడబిడ్డ బరువు కేజీ 8 గ్రాములు ఉన్నారని తెలి పారు. వారి ఇంటి దగ్గర చాలా జాగ్రత్తగా చూసు కోవాలని చూచిన చేశామని ప్రతిరోజు ఆ ఇద్దరు బిడ్డలు 20 నుండి 30 గ్రాముల బరువు పెరిగేలా చూసుకోమని సూచించామన్నారు. పిల్లలను ఎప్పుడు వెచ్చగా ఉంచాలని అందుకు తల్లిదండ్రులు పూర్తి శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్ నిఖిల్ కుమార్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపో తున్నా యని, టెక్నాలజీని వాడుకుని సైబర్ నేరగాళ్లు, ప్రజలకు తెలియకుండానే వారి డబ్బులను దోచుకుంటున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ డీ. జానకి సూచించారు. గురువారం నవ తెలంగాణతో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎవరూ అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దని, ఓటీపీ, పాస్ వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దని అప్రమత్తతోనే మోసాలకు చెక్ పెట్టాలని అన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు, విద్యార్థులు, యువకులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని, గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్ బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచించారు. లాటరీలు, బ్యాంకుల రివార్డు పేరిట, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదిం చుకోవచ్చని ప్రజలకు ఆశ చూపి మోసం చేస్తు న్నారని, బ్యాంక్ నుంచి మట్లాడుతున్నామని, ఆధార్ నంబర్ చెప్పండని,, మీ ఏటీఎం పని చేయడం లేదని, కారు గెల్చుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో, క్రెడిట్ కార్డులిమిట్ పెంచుతామని ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారని పేర్కొన్నారు. పోలీస్ అధికారుల ఫోటోలు డిపిలుగా పెట్టుకొని మీపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మీమమ్మల్ని భయపెట్టొచ్చునని తెలిపారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు గోల్డెన్ అవర్ (గంటలోపు) కాల్ చేసి వివరాలు తెలియజేస్తే డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాల నివారణ కోసం పలు అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.



కేంద్ర బడ్జెట్ సవరించాలి..

- సాగర్ , రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టినా కేంద్ర బడ్జెట్ పూర్తిగా పేదల, రైతు వ్యతిరేఖ బడ్జెట్ అని సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు టీ సాగర్ విమర్శించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక వీరసావర్కర్ చౌరస్తాలో బడ్జెట్ పత్రాలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.48 లక్షల కోట్ల పైబడిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణలో పాలమూరు -రంగారెడ్డి , కాళేశ్వరం, ప్రాజెక్టులకు బయ్యారం ఉక్కు పరిశ్రమ గాని ఒక్కరుపాయి కేటాయించ కుండా తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశంలో రైతులకు , వ్యవసాయ కార్మికులకు బడ్జెట్లో పూర్తి అన్యాయం జరిగిందన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం కు నిధులు పెంచకపోగా గతబడ్జెట్ లో కేటాయించిన నిధులే కేటాయించారు. రైతాంగానికి పంటగిట్టుబాటు ధరలు, ఎరువుల సబ్సిడీలు తగ్గించడం జరిగిందన్నారు, అంగన్‌వాడీ సెంటర్లకు నిధులు తగ్గించారని, సామాన్య ప్రజానికానికీ పన్నులు పెంచుతూ ,మరో పక్క దేశం లోని కార్పోరేట్ శక్తులకు , స్వంపన్నులకు మాత్రం పన్ను లు తగ్గించడం జరిగిందాన్నారు. విదేశీపెట్టుబడిదారులకు పన్నుతగ్గించి లాభాలు చేకూర్చే విదంగా బడ్జెట్ రూపొందించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామారెడ్డి, గోపాల్, బాల్ రామ్ ,ఆంజనేయులు, బాలప్ప, జోషి, శివకుమార్, దస్తప్ప, కాశప్ప, హన్మంతు, ప్రకాష్, మల్లేష్, భీంశప్ప ,శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పేరు గొప్ప ..ఊరు దిబ్బ మాదిరిగా బడ్జెట్

- బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండరీ శాంతికుమార్



భట్టి విక్రమార్క ప్రకటించిన బడ్జెట్ .. పేరు గొప్ప ఊరు దిబ్బ మాదిరిగా తెలంగాణ బడ్జెట్ ఉందని అన్నారు. 70 పేజీల పుస్తకంలో 70 అబద్ధాలు. చేతగానమ్మకు మాటలు ఎక్కువ అని భట్టి చెప్పిన మాటలు ఆయనకే వర్తించినట్లు కనపడిందని పేర్కొన్నారు. చెప్పుకోవడానికి రూ.2,91,159 కోట్లతో బడ్జెట్. ఖర్చేమో రూ.2,20,000 వేల కోట్లు. పెట్టుబడి వ్యయం రూ. 33 వేల కోట్లు. ఇది రాష్ట్ర అభివృద్ధిని కుంటుపర్చే బడ్జెట్, అభివృద్ధికి తిరోగమనమయ్యే బడ్జెట్అని రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే బడ్జెట్ అన్నారు. అభివృద్ధి కుంటుపడితే వచ్చే తరాలు నష్టపోతాయన్న కనీస పరిజ్ఞానం లేని ఈ ప్రభుత్వం పెట్టుబడులకు తక్కువ ఖర్చు చేయడం దురదృష్టకరం అని విమర్శించారు. రైతులను నడియేట్లో ముంచే బడ్జెట్ అన్నారు. బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.72,659 కోట్లు ప్రకటించారని, అందులో రుణమాఫీకే సింహభాగం. మరి.. రైతుభరోసా ఎక్కడ..? కౌలు రైతులు, రైతుల కూలీల సంక్షేమం ఎక్కడ..? నిధులేవి..? అని ప్రశ్నించారు.

వ్యవసాయా కూలీల వ్యతిరేక బడ్జెట్

- జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వ్యవసాయా కార్మికుళ వ్యతిరేక ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 1 కోటి 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, వీరికి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తున్న రూ.12000 రూపాయలకు సరిపడా నిధులు కేటాయించాలేదన్నారు. మరో పక్క పట్ట ణాల్లో ఉపాధి హామీ ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ ప్రస్తావనే లేదని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు కేవలం రూ.3836 కోట్లతో 9 సరుకులు ఎలా యిస్తారని అన్నారు. ఉపాధి హామీకి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటా యించి రోజు కూలి రూ .450 ఇస్తామన్న మాట ఊసేలెదన్నరు ఐ బడ్జెట్ ప్యూడల్ బడ్జెట్ లాగా ఉందన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి

• ఎస్పీ రావుల గిరిధర్



ఎస్పీని సన్మానిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

నవతెలంగాణ -వనపర్తి

శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. గురువారం జిల్లా ప్రెస్‌క్లబ్ సభ్యులు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయిలాంటి మత్తు పదార్థాలను జిల్లాలో కూకటి వేళ్లతో నిర్మూలించడమే లక్ష్యమని, అందుకు జర్న లిస్టుల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, గౌరవ సల హాదారులు డాక్టర్ సురేష్ శెట్టి, ప్రధాన కార్యదర్శి పి.పవన్ కుమార్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు డి.రవిప్రసాద్, కె.ఆంజనేయులు, కె.హుస్సేన్, కార్యదర్శి కె.శేఖర్, విష్ణు, ప్రవీణ్‌కుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు-వనపర్తి రోడ్డువిస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషని కోరారు. గురువారం వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వారు కమిషనర్‌ను కలిసి మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారి గుంతలు, బురదమయం కావడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న కట్టడాలను తొలగించి డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాములుయాదవ్, సత్యనారాయణ, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గంధం రాజు, రంజిత్‌కుమార్, భానుప్రకాష్ రెడ్డి, షకీల్, యుగంధర్‌రెడ్డి, శివసాయి, జహంగీర్, సత్తి, శరత్‌కుమార్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్య తీసుకోవాలి

• సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

నవతెలంగాణ- ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని పురాతన కబ్రస్థాన్‌లోని సమాదులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం నాయకులు కబ్రస్థాన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది తమ వ్యక్తిగత ప్రయోజనాలు, వెంచర్ల అభివృద్ధి కోసం రాజకీయ ప్రోత్సలంతో కబ్రస్థాన్‌లోని సమాదులను ధ్వంసం చేసి బాట వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఐదారు రోజులుగా సమస్యపై అధికారులకు విన్న విస్తున్నా బాధ్యులపై చర్య తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమాధులను తవ్విన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిందితులను అరెస్టు చేయాలని, అలాగే కబ్రస్థాన్ స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. అనంతరం ఈ సమస్యపై తాసీల్దార్ రాజును కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ఎన్.రమేష్, బి.వెంకటేష్, మండల నాయకులు ఎస్.అజయ్, ఏ.బుచ్చన్న, ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు గాయసుద్దీన్ వాహేద్, అలీ హుస్సేన్, ఇమ్రాన్, ఇస్మాయి ల్, ఖదీర్, షాకీర్, ఫిరోజ్ , ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలి రేట్లు పెంచాలి

• వ్యా.కా.స. జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి

పెరిగిన ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని కార్మికశాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి, కూలీ రేట్లు పెంచాలన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల నుంచి కూలీ రేట్లు పెంచకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తుందన్నారు. ఈ వర్షాకాలంలో పెరిగిన ధరలకు అను గుణంగా వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి మండల అధ్యక్షుడు ఆనంద్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి

నవతెలంగాణ-మదనాపురం

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొత్తకోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మొగలి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టిక ఆహారం అందించేలా చూడాలన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న డబ్బులను వంట వర్కర్లకు ఇప్పటి వరకు చెల్లించ లేద న్నారు. పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి గతంలో కంటే తక్కువ బడ్జెట్ కేటాయించిందన్నారు. తక్కువ బడ్జెట్ కేటాయిస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు లక్ష్మణ్, రాజవర్ధన్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్య రంగానికి తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-అమరచింత

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించి విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చి బడ్జెట్లో తక్కువ నిధులు కేటా యించిందన్నారు. 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పేద రైతులకు పాసుపుస్తకాల అందజేత

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పేద రైతులకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీకి చెందిన 110 మంది రైతులు గత 40 ఏళ్లుగా గుండు బావి వద్ద పొలాల్లో వ్యవసాయం చేసుకుంటున్నా వారికి ఎలాంటి ఆధారాలు లేవన్నారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో తన సొంతంగా రూ.10లక్షలకు పైగా ఖర్చు చేసి ప్రస్తుతం 42 మంది రైతులకు పట్టా పుస్తకాలు ఇప్పించానన్నారు. మిగతా వారికి కూడా త్వరలోనే పట్టా పుస్తకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మనల్ని నమ్మి అధికారం కట్టబెట్టిన ప్రజలకు రాజకీయ నాయకులు ఎల్లప్పుడూ వారికి అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పట్టాలు అందుకున్న రైతులు చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వసంత్‌రావు, రాములు, భీష్మా, రాము, ఎద్దుల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

శివసేనారెడ్డికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ- మదనాపురం

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డికి దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులు కావలి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి దేవరకద్ర నియోజకవర్గ రాజకీయ పరిణామాలు, యువత పని విధానాలపై చర్చించారు. అనంతరం వారు మాజీ ఎంపీ నంది ఎల్లయ్య మనుమడు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రేమ్ కుమార్‌ను కలిశారు.

పింఛన్ కోసం వృద్ధుల ధర్నా

నవతెలంగాణ- ఆత్మకూర్

పింఛన్లు ఇవ్వాలంటూ వృద్ధులు గురువారం ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం కొద్ది మందికి ఇచ్చి ఆపేశారన్నారు. కాగా నెట్ వర్క్ సమస్యతో పింఛన్లు లేవ్వలేక పోయాయమని పోస్టుమాస్టర్ ప్రతాప్ తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించినట్లు తెలిపారు.

కల్లుగీత కార్మికులకు బడ్జెట్ పెంచాలి

నవతెలంగాణ- పెబ్బేరు

రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి కేవలం రూ.68 కోట్లు, నీరా కు 25 కోట్లు మాత్రమే కేటాయించారని ఇంకా బడ్జెట్ పెంచాలని గౌడ జన గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ రామన్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం అవిష్కరణ సభలో గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు ఇస్తామని చెప్పారు. రెండు లక్షల 50 వేల మంది సభ్యత్వం కలిగి ఉన్న వారిలో లక్ష మందికి ఇచ్చినా 90 కోట్లు అవసరం పడతాయి. నక్లెస్ రోడ్ లో ఉన్న నీరా కేఫ్ కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన మిషనరీకి, దీనిని అన్ని జిల్లాలకు విస్తరించడానికి కనీసం 100 కోట్లు బడ్జెట్ కావాలన్నారు.

కార్మిక, పేదవర్గాల వ్యతిరేక బడ్జెట్

• కేంద్ర ప్రభుత్వ తీరుపై
సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులు, పేదవర్గాల వ్యతిరేఖంగా ఉందని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ గురువారం సీపీఎం, సీఐటీయూ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కొత్తకోటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిక్సన్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌తో సామాన్య, పేదప్రజలు, కార్మికులకు ఎలాంటి ఉపశమనం కలగలేదన్నారు. పైగా ఆయా వర్గాలకు సంబంధించిన నిధుల్లో కోత విధించిందన్నారు. బడ్జెట్లో పేదలు, రైతులకు సంబంధించిన సబ్సిడీలకు కేంద్ర ప్రభుత్వం కోత విధించిందని, వంటగ్యాస్, పెట్రోలియం, యూరియా వంటి వాటికి కేటాయింపులు తగ్గించిందన్నారు. సామాన్యులకు భారం, సంపన్నులకు వరంలా బడ్జెట్ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపు లేకుండా వివక్షత చూపిందని ఆరోపించారు. బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీల సహకారంతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందనియ అందుకే ఈ బడ్జెట్‌లో ఆయా రాష్ట్రాలకు పెద్ద పీఠ వేసిందని ఆరోపించారు. ఆర్థిక మంత్రి ఉద్యోగ కల్పనపై అరచేతిలో వైకుంఠం చూపించారని, ఉద్యోగుల కల్పనకు కచ్చితంగా తీసుకునే చర్యలు బడ్జెట్‌లో ఎక్కడ కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు పెద్దగొల్ల కురుమన్న, కోశాధికారి డి. కురుమన్న కార్మికులు కదిరే లక్ష్మన్న, రాచాల నాగన్న, మన్యం, నెల్లూరు రాములు, కదిరే బాబు, దేశి హనుమంతు, మధు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణకార్యదర్శి డి.కురుమయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ విభజన హామీల ఊసే లేదని, వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తి రంగాల ప్రాధాన్యతను తగ్గించడంతోపాటు, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈ బడ్జెట్ కేవలం ఎన్డీఏ భాగస్వామి పక్షాలను సంతృప్తిపరిచేదిగా ఉందని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ, జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు 16,100 కోట్లు మంజూరు చేయాలంటూ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినా ఈ బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు లేవన్నారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టిందని, పేదల సబ్సిడీలు తగ్గించిందని, పెట్టుబడు దారులకు మాత్రమే ఉపయోగపడే బడ్జెట్‌గా ఉందన్నారు. దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేదని, పాలమూరు జిల్లాకు మొండి చేయి చూపిందని విమర్శించారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏమి తెచ్చారని ప్రశ్నించారు. శ్రావణపల్లి బొగ్గుగని వేలం ప్రతిపాదనలను ఆపలేదని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ ఆపేందుకు ప్రయత్నం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు పరమేశ్వరాచారి, జి.బాలస్వామి, జి. గట్టయ్య , జి.బాలరాజు, రాబర్ట్, మద్దిలేటి, ఎం.మన్యం, బాల పీరు, బి.కురుమయ్య, జి.భాస్కర్, విజయకుమార్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

అమరచింతలో రాస్తారోకో

అమరచింత: కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం నాయకులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు ఆర్.ఎన్.రమేష్, బి.వెంకటేష్, అజయ్ మాట్లాడుతూ పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పిస్తామన్న బీజేపీ హామీ తుంగలో తొక్కిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు, అందులో ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఏమాత్రం నిధులు కేటాయించ లేకపోయార న్నారు. ఆంధ్రప్రదేశ్ పునరుభజన చట్టం ప్రకారం ఏపీతో సమానంగా తెలంగాణకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణకు అధిక నిధులు తెచ్చేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బుచ్చన్న, శ్యాం సుందర్, శ్రీనివాసులు, కర్ణ, రసూల్, కావలి చిన్న, ఆటో వెంకటేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో రాస్తారోకో చేస్తున్న సీపీఐ(ఎం)నాయకులు



కొత్తకోటలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ(ఎం)నాయకులు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

• ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్
• వనపర్తి, పాన్‌గల్ మండలాల్లో పర్యటన
• పాఠశాలలు, ఆస్పత్రుల తనిఖీ

నవతెలంగాణ- వనపర్తి

మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన వనపర్తి, పాన్గల్ మండలాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ముందుగా ఆయన వనపర్తి మున్సిపాలిటీలోని 10వ వార్డులో తిరిగి డ్రైనేజీలను పరిశీలించారు. ఖాళీ ప్లాట్లల్లో పెరిగిన పిచ్చి మొక్కలను యజమానులు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే మున్సిపాలిటీ ద్వారా శుభ్రం చేయించి యజమానికి జరిమానా విధించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీలు ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. అనంతరం గోప్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను సం దర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. నర్సరీని సంద ర్శించి మొక్కలను పరిశీలించారు. రేమద్దుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి బోధనా మాధ్యమంపై వివరాలు తెలుసుకొని విద్యా ర్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం పాన్‌గల్ మండలంలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఓపీ రిజిస్టర్లు పరిశీలించారు. పిహెచ్‌సిలో ఉన్న మందుల నిలువలు, సమస్యలపై ఆరా తీశారు. కస్తూర్బా పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాల మరమ్మతు పనులను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ఆర్డీఓ లాగిన్‌కు పంపించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, పాన్‌గల్ తహసీల్దార్, ఎంపీడీఓ ఉన్నారు.



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ఘనంగా మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జయంతి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేవీరారెడ్డి జయంతి వేడుకలను గురువారం ఆయన కుమారుడు కే.ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీవాణి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి విలువలతో కూడిన రాజకీయం చేసి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. సీనియర్ నాయకులు వీరారెడ్డితో అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రశాంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్గిల్‌వార్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం కార్గిల్ వార్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నటు మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాలు పూర్తి కానుండడంతో ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనునట్లు తెలిపారు. రాజీవ్‌చౌక్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన మాజీ సైనికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సీసీ కెమెరాలపై గ్రామస్తులకు అవగాహన

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఎస్సై నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీఐ శివకుమార్ హాజరై మాటాడుతూ నేరాల అరికట్టేందుకు, జరిగిన నేరాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతా యన్నారు. ఒక్క సీసీ కెమె రా 100 మంది పోలీసులతో సమామన్నారు. గ్రామంలోని బస్టాండ్, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు రక్షణగా ఉంటుందన్నారు. అందుకు గ్రామస్తులు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గొల్ల చిన్నమ్మ స్వతంత్రంగా ముందుకొచ్చి తన పింఛన్ డబ్బుల నుంచి రూ.100 అందజేశారు. చిన్నమ్మను పోలీసులతో పాటు గ్రామస్తులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సురేందర్, జెపి గౌడ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

నవతెలంగాణ -వనపర్తి

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగి నివారణా చర్యలు తీసుకో వాలని జిల్లా ఉపవైద్యాధికారి బి.శ్రీనివాసులు వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన ప్రాథమిక ఆరో గ్య కేంద్రాల డాక్టర్లు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లతో సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నీటి నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమల అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రతి గర్భిణీ వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేసి వారికి వంద శాతం వైద్య పరీక్షలు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ సర్వీసెస్ ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు వ్యాధి నిరోధక టీకాలను అందె విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీవోలు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ ఝాన్సీ , డాక్టర్ వంశీకృష్ణ , డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు గురువారం కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయ నిపుణులు, మేధావులు, విద్యావంతులు, యువత, విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీవాణి, సలోమి, సుమ పాల్గొన్నారు. అంతకుముందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వైష్ణవి ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులకువైద్య పరీక్షలు నిర్వహించారు.

ఆర్టీసీ కార్గో సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ -అమరచింత

అమరచింత మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ కేంద్రాన్ని గురువారం మహబూబ్ నగర్ రీజియన్ సేల్స్ సభ్యులు పృథ్వీరాజ్, శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్గో సెంటర్ ఏజెంట్ బాలకృష్ణ, ఆర్టీసీ కార్గో బృందం శరత్, రాజ్ కుమార్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శుక్రవారం | జూలై 26, 2024 | www.navatelangana.com

ఎస్సీ గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-బిజినేపల్లి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎస్సీ గురుకుల జనరల్, ఒకేషనల్ కళాశాలలలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 26, 27 తేదీలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు బిజినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సుమతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనరల్ గురుకుల, ఒకేషనల్ జూనియర్ కాలేజీలలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలికలకు ఈనెల 26వ తేదీన (రామిరెడ్డిగూడ), గురుకుల పాఠశాల మహబూబ్ నగర్ నందు, 27వ తేదీన బాలురకు (జేపీనగర్) గురుకుల పాఠశాల కల్వకుర్తి నందు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిబడుతుందని ఆమె తెలిపారు. కావున పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరవ్వాలని ఆమె సూచించారు.

'రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-ఊరుకొండ

ధరణి ద్వారా డిజిటలై 2024 జూన్ 28 నాటికి కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతు సోదరులు రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఊరుకొండ ఏఈఓ అరుణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన రైతు భీమా దరఖాస్తుల స్వీకరణలో భాగంగా మండల కేంద్రానికి చెందిన రైతులు కొమ్మగొని సంగప్ప గౌడ్, సహదేవ్ గౌడ్, మేకల ఆనంద్, మేకల ప్రసాద్, గుమ్మకొండ అంజలి, గువ్వ వరప్రసాద్‌ల నుంచి రైతు భీమా దరఖాస్తులు, రైతు రుణమాఫీ విషయంలో, రైతు బీమాలో సవరణలు చేసుకోవడానికి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భీమా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది ఆగస్టు 5వరకు ఉంటుందని తెలిపారు. రైతు బీమాలో ఎలాంటి సవరణలు ఉన్న సరి చేసుకోవడానికి చివరి తేదీ జుల్లై 30 వరకు ఉంటుందని ఆమె తెలిపారు. కొత్తగా భూమి రిజిస్టర్ చేసుకున్న రైతులు, ఇంతకుముందు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా చేసుకోవడానికి అవకాశం ఉందని.. దరఖాస్తు చేసుకోడానికి అయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని.. మండల కేంద్రానికి చెందిన రైతులు మరియు ముచ్చర్లపల్లి, నర్సంపల్లి గ్రామాల రైతు సోదరులు ఊరుకొండ రైతు వేదికలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సోదరులు అభిషేక్ ఉన్నారు.

మర్డర్ కేసులో ముగ్గురికి జీవిత ఖైదు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మర్డర్ కేసులో నేరస్తులైన ముగ్గురికి శిక్ష పడేలా పనిచేసిన పోలీసు, కోర్టు అసిస్టెంట్లు శాలువాలతో సత్కరించామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే 2014లో తెలకపల్లి మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన వద్దమ్మ మర్డర్ సంగతి తెలిసిన విషయమే. ఆ మర్డర్ మిస్టరీని చేదించి నిందితులను పట్టుకున్నారు. నిందితుల పేర్లు.. గాలెడ్డి రాంరెడ్డి (ఇంద్రమ్మ భర్త గాలెడ్డి), హరిత తండ్రి గాలెడ్డి. నేరస్తులకు జీవిత ఖైదుతో పాటు, జరిమానాలు విధించారు. నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు, కోర్టు అధికారులను ఎస్పీ అభినందించి శాలువాలతో సత్కరించారు. క్రైంకు 86/2014 u/s- 302, 326 r/w 34 సెక్షన్లలో కేసులు విధించారు. శిక్షలు పడేలా చేసిన నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవానిబాయి, చంద్రశేఖర్, తెలకపల్లి ఎస్సై నరేష్, కోర్టు లైసన్ ఆఫీసర్ కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రాములు, కోర్టు కానిస్టేబుల్ చిన్న కానిస్టేబుల్, సామిలను ఎస్పీ సత్కరించి వారి సేవలను కొనియాడారు. జనమంతం కూడా ఇలాంటి కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా చేసి, జిల్లా పోలీసులకు మంచి పేరు తేవాలని విషయాన్ని దేశం చేశారు.

ఘనంగా మాసూమ్ బాబా ఉర్సు వేడుకలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండలంలో జటప్రోలు గ్రామంలో గత 40ఏళ్లుగా మాసూమ్ బాబా ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మాసూమ్ బాబా తన జీవిత కాలంలో అనేక సేవలు చేసినందుకు ఆయనకు గుర్తుగా ఆయన సమాధి అనంతరం ఆయనను తలుచుకుంటూ ఈ ఉర్సు కార్యక్రమాలను చేపడుతు న్నామని స్థానికులు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అతిపెద్ద ప్రాచీనమైన ప్రసిద్ధి గా దర్గాలలో ఈ జటప్రోలు మాసూమ్ బాబా దర్గా ఒకటిగా నిలిచింది. ఇందు లో భాగంగా ఈనెల 28, 29 తేదీల్లో మాసూమ బాబా గంధోత్సవం, దీపోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 28 ఆదివారం రాత్రి 10గంటలకు ఖుర్బ షరీఫ్ ఖానిల్లా ఖాని తర్వాత గంధం ఖాన్ ఖాజ్ మాసూమ్ బాబా నుంచి బయలుదేరి దర్గ ఒంటిగంటకు దర్గా షరీఫ్ చేరునని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి మండల కేంద్రం నుంచే కాకుండా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, కర్నూలు వివిధ ప్రాంతాల నుంచి మాసూమ్ బాబాను దర్శించుకుంటే మంచి కలుగుతుందని ప్రజల నమ్మిక. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో జనులు అధిక సంఖ్యలో పాల్గొని మాసూమ్ బాబాను దర్శించుకోవాలని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

వరుసగా పట్టుబడుతున్న నాటు సారా



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని గోప్లాపురం గ్రామానికి తుమ్మకుంట గ్రామం నుండి అక్రమ సారాను రవాణా చేస్తుంటే ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఆ వ్యక్తి నుండి 8లీటర్ల నాటు సారాను టూ వీలర్‌ను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తి పై కేసులు నమోదు చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ సీఐ నాగిరెడ్డి, ఎస్సై పాషా, గోపాల్, సిబ్బంది మంజుల, దస్తగిరి వెంకటేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతిరైతు భీమా చేయించుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో రైతు వేదికలో రైతు బీమా, రుణమాఫీ కార్యక్రమాన్ని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరూ బీమా, రైతు రుణమాఫీ సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులకు తెలియచేయాలి ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కొత్త పట్టా పుస్తకాలు వచ్చిన రైతులు బీమాకు ఆగస్టు 5లోగా రిజిస్టర్ చేయించుకోవడానికి, ఇంతకుముందు పట్టా చేయించుకుని రైతు బీమా చేయించుకోని రైతులకు జులై 30 చివరి తేదీ అని ఆయన తెలిపారు. అలాగే రైతు రుణమాఫీ ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు అర్హులైన రైతులకు రుణమాఫీ అవుతుందని సూచించారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్ మండలం వ్యవసాయ అధికారులు, రమేష్, శిరీష, పెద్దకొత్తపల్లి, సాతాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారులు ముజీబ్, వినోద్ కుమార్, రైతులు ఉన్నారు.

బిల్లులు చెల్లించాలని రోడ్ ఎక్కిన పాడి రైతులు



కల్వకుర్తి టౌన్ : పాడి రైతులకు రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ పాడి రైతులు రోడ్ ఎక్కారు. కల్వకుర్తి పాలశీతలీకరణ కేంద్రం పరిధిలోని దాదాపు 20 గ్రామాల పాడి రైతులు గురువారం పాలశీతలీకరణ కేంద్రం ఎదుట ధర్నా చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుల బాల్ రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్ ఆధ్వర్యంలో రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు రెండు నెలలకు సంబంధించిన బిల్లులు ప్రభుత్వం చెల్లించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగసంస్థ అయిన విజయ డైరీ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా పాడి రైతులు అనేక ఇబ్బందుల పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ డైరీ నిర్వాహకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెండింగ్‌లో బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పాడి రైతులు యాదయ్య గౌడ్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, రమేష్, రామచంద్రారెడ్డి, రామ్ రెడ్డి, రఘుమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ

నవతెలంగాణ-కల్వకుర్తి

వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కోసం వచ్చే వారికి సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గురువారం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవీకే ఆరోగ్యశ్రీ కార్డుకు 10 లక్షల పెంచడంతో ఆరోగ్యశ్రీ వర్తింపులో రోగుల సంఖ్య ఏమైనా పెరిగిందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ప్రతిరోజు ఎంతమంది ఇన్ పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నారని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆపరేషన్ థియేటర్, రాజీవ్ ఆరోగ్య సెంటర్, డయాలసిస్ సెంటర్, ఓపి సెంటర్, అత్యవసర వైద్య విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. బ్లడ్ బ్యాంకు ను సందర్శించిన ఆయన బ్లడ్ బ్యాంకులో అనునిత్యం రక్త నిల్వలు ఉండే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వివిధ కారణాలతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న పలువురిని ఆయన పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆయన సూపరింటెండెంట్ కు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే మాత్రం సహించేదిలేదని హెచ్చరించారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని కోరారు.



సీఎం సభ ఏర్పాట్లను పరిశీలన

ఈనెల 28న కల్వకుర్తి నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం పరిశీలించారు. కొట్ర గేట్ సమీపంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం కల్వకుర్తి పట్టణ సమీపంలోని బీవీఎస్ఎల్ గ్రౌండ్‌లో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం సభ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అధికారులను సూచించారు.



జాగీలాలతో గురువారం తనిఖీలు నిర్వహించారు. సభ స్థలాన్ని మొత్తం క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు చేపట్టారు. ఈరోజు నుంచి ఈ గ్రౌండ్ ను పోలీస్ శాఖ తమ ఆధీనంలోకి తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టు పోలీస్ శాఖ అధికారులు తెలిపారు.

జాగీలాలతో తనిఖీలు..

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కల్వకుర్తిలో నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని పోలీస్ శాఖ సిబ్బంది

సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)



బల్మూర్..



కందనూలు..



అచ్చంపేట..



కొల్లాపూర్ రూరల్..

నవతెలంగాణ-బల్మూర్

గత 15ఏండ్ల క్రితం బిలింగల రోడ్డు నుంచి నర్సాయపల్లి గ్రామానికి వేసిన బీటీ రోడ్డు ధ్వంసమై గ్రామం నుంచి మెయిన్ రోడ్డుకు రావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ద్విచక్ర వాహనాలు వెళ్లేవారు అనేకసార్లు కిందపడి గాయాల పాలవుతున్నారని, అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లిన బీటీ రోడ్డు వెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేసి వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూలు శిథిలావస్థకు చేరిందని ఎప్పుడు కూలి పడుతుందో తెలియదని, నూతన బిల్డింగ్ మంజూరు చేసి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నర్సాయిపల్లిలో ఉన్న అనేక సమస్యల పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి బాలు, నాయకులు రాజు శేఖర్ రాజు, సరియా, శంకర్ రాయుడు, సీతారాం, దేవుల వెంకటేశ్వర్లు, నానునాయక్, సేవియా, బాలాజీ, గోపాల్, శంకర్ పాల్గొన్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణంలోని 12, 14, 19 వార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) బృందం వార్డుల్లో ఉన్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ లు కంఠికాంత్ గీత, యాదయ్య, మండల కార్యదర్శి అశోక్, సురేష్, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : పట్టణంలోని మహేంద్ర నగర్ కాలనీ 7వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) బృందం అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గురువారం సీపీఐ(ఎం) బృందం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ల సైదులు, కాలనీ వాసులు బుడుమ్మల శంకర్, కురుమూర్తి, నరసింహ, చంద్రయ్య, వెంకటమ్మ, పద్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీలో గల పలు ప్రజా సమస్యలపై గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణ సమీపంలో పర్యటించి పలు ప్రజా సమస్యలను గుర్తించి, పరిష్కారం కొరకు ఆయనను చేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, పట్టణ కార్యదర్శి ఎండి.సలీం, నాయకులు జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, సంజీవ్, సాయికుమార్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పెంట్లవెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రమణకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్, మండల నాయకులు హనుమంతు, తిమ్మస్వామి, రాజు, లక్ష్మయ్య, తొండ లక్ష్మన్న, సురేష్, పరమేష్, వెంకటస్వామి, కొట్టే బాలస్వామి, రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి..



వెల్దండ..

వంగూరు : సర్వారెడ్డిపల్లి తండాలో ఉన్న సమస్యలపై ఉన్నయని సీపీఐ(ఎం), కేవీపీఎస్ బృందం బాలస్వామి చింత ఆంజనేయులు, మంత్రి వెంకటయ్య అన్నారు. వారి ఆధ్వర్యంలో తండాలో సర్వే నిర్వహించారు. సర్వేలో అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయన్నారు. ముఖ్యంగా సర్వారెడ్డిపల్లి తండా మధ్య తండా నుండి మూన్య తండా వరకు సీసీ రోడ్డు లేక తండావాసులు కంకర రోడ్డుపై నడిచి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లాలు, బాల్య, చందు, సునీత, రమేష్, అర్జున్.శ్రీను, ప్రి.శంకర్, శ్రీకాంత్, రాజు, ఎస్.రమేష్, మమత, మౌనిక, గన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో గిరిజనులకు అన్యాయం : టీజీఎస్



కందనూలు..

నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలు గారడీ చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.అశోక్, యం.శంకర్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారన్నారు. గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖకు 7,273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్‌లో ఏకంగా 13వేల కోట్లు కేటాయించినట్లు చెప్పడం, పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్ని దగా చేయడమేనని విమర్శించారు.

నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, గాదె ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విద్య కాషాయీకరణ చేసే విధంగా కుట్ర చేస్తుందని, నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేసే విధంగా ఆయుధాలను వేయడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీల్లో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకు కేటాయించకుండా మోదీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



కందనూలు..

జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో బీసీ నాయకుల ముఖ్య సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 48 లక్షల 21 వేలకోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం 2,200 కోట్ల కేటాయించిందని, దేశంలో ఉన్న 70కోట్ల మందిబీసీలకు ఒకపూట భోజనానికి కూడా సరిపోని గురువారం ఒక ప్రకటన ప్రకారమే బీజేపీ బీసీలను విస్మరిస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్, కన్వీనర్ దేవేందర్ గౌడ్, నాయకులు నిరంజన్ యాదవ్, సుధాకర్ గౌడ్, నేను, లక్ష్మయ్య, మూలింటి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాసులు, పురుషోత్తం గౌడ్, నరసింహ తిరుపతయ్య, చెన్నయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్..

కొల్లాపూర్ రూరల్ : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం కేంద్ర బీజేపీ ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకుండా రైతన్న తెలంగాణ ప్రజలకు మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం బీజేపీకి 8 ఎంపీలు ఇచ్చిందన్నారు. ఫలితంగా తెలంగాణకు జీరో బడ్జెట్ కేటాయించడం సిగ్గుచేటన్నారు. కేంద్ర బడ్జెట్ అంటే అన్ని రాష్ట్రాలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ఉండాలన్నారు. కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లను కేటాయించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్‌ను సవరించి రాష్ట్రానికి తగిన నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండి.సలీం. బాలపీర్, రామదు, సత్యనారాయణ, కృష్ణ బత్తిని రాజు, సురేందర్, సంజీవ్, సాయిరాం, మధు, వెంకట్, వెంకటస్వామి పాల్గొన్నారు.



ఊరుకొండ..

ఊరుకొండ : చిన్న రాష్ట్రంలోని అభివృద్ధి సాధ్యమని ఉద్యమాలు, పోరాటాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తీరని అన్యాయం చేశారని.. కేంద్ర బడ్జెట్.. కుర్చీ బచావో బడ్జెట్ అన్నట్లుగా ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టి నట్టు ఉందని జిల్లా తాలూకా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎ.ఆనంద్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్టు ఉందని విమర్శించారు. వారి ప్రభుత్వాన్ని కాపాడుకు నేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే బీజేపీకి తగిన బుద్ధిచెప్తారని అన్నారు. తెలంగాణ హక్కుల సాధన కు అందరూ ఎంపీలు కలిసిక ట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఎంఐఎం ఎంపీలు కలిసి ఉమ్మడి పోరాటాలు కలిసి రావాలని కోరారు. తెలంగాణ హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలను కూడగట్టుకుని ఆందోళన పోరాటం చేస్తామన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ నెల 28న సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో గురువా రం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సీఎం తొలిసారి నియోజకవర్గంలో పర్యటిస్తు న్నందున ఆయన పర్యటనను విజయవంతం చేసేం దుకు ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ అనంతరం కల్వకుర్తి పట్టణంలోని బీవీఎస్ఎల్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకా వాలని కోరారు. రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీ సోదిని రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తోపాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

పెద్దకొత్తపల్లి : రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల జనరల్, ఒకేషనల్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకోసం ఈనెల 26, 27 తేదీలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఆకుల్ గురు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా జనరల్, ఒకేషనల్ జూనియర్ కాలేజీలలో నాన్ సీఈఆ ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, ఈ కౌన్సిలింగ్ ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. జులై 26న బాలికలకు రామిరెడ్డిగూడెం, గురుకుల పాఠశాల /కళాశాల, మహబూబ్‌నగర్‌లో, 27న బాలురకు జేపీనగర్ గురుకుల పాఠశాల/ కళాశాల, కల్వకుర్తిలో కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు.

కేజీబీవీ సరుకుల టెండర్ ప్రక్రియ రద్దు : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని కస్తూర్బా బాలికల విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యుఆర్ఎస్)కు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన వివిధ సరుకుల సరఫరా కోసం ఈనెల 26న కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న టెండర్ల ప్రక్రియను రద్దు చేసినట్టు డీఈఓ గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 20 కేజీబీవీలకు, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి సరుకులు పండ్లు, కూరగాయలు, గుడ్లను సరఫరా చేసేందుకు టెండర్ దాఖలు చేసిన బిడ్డర్లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. టెండర్లను తిరిగి తదుపరి తేదీని తర్వాత ప్రకటించనున్నట్టు డీఈఓ తెలిపారు.

ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న ఎంఈఓను సస్పెండ్ చేయాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ - కల్వకుర్తి

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఎంఈఓను విధుల నుంచి తొలగించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని, సీబీఎస్ఈ సిలబస్ పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే 43రోజుల గడుస్తున్న ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఎంఈఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అర్జున్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎమ్మార్వోకు సన్మానం



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన శ్రీకాంత్ బదిలీ పై వెళ్లగా గురువారం తహసీల్దార్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన ఎమ్మార్వో సునీత బాధ్యతలు చేపట్టారు. కార్యాలయం అధికారులు డిప్యూటీ తహసీల్దార్ సరస్వతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత, సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

నేడు ఛలో హైదరాబాద్ : ఏఐటీయూసీ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

భవన నిర్మాణ కార్మికుల సమస్యల సాధనకై శుక్రవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల, కూలీల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు మేస్త్రీలు, ప్లంబర్, మట్టిపని కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.20 లక్షల ఇన్సూరెన్స్, కార్మికుల రిస్క్ బెనిఫిట్స్‌ను రూ.30వేల నుంచి రూ.50వేలకు, డెలివరీ చార్జీలను కూడా పెంచాలని, 50ఏళ్ళ నిండిన కార్మికులకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని, సబ్సిడీ ద్వారా సెంట్రింగ్ బాక్సులు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చినపాక శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మికుల తాలూకా మేస్త్రీలు భీముడు, రాముడు, ఆంజనేయులు, బాలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

• అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నవతెలంగాణ - నారాయణపేట

ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉంటే జీవితంలో ఏదైనా సాధించ వచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్ర సమీపంలోని సింగారం గేట్ వద్ద గల దామరగిద్ద మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సిబ్బంది, దామరగిద్ద మండల కేంద్రంలోని కేజీబీవీ సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. శిబిరంలో ఆయా పాఠశాలల సిబ్బందికి ఏ ఏ ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సౌభాగ్య లక్ష్మి, జీసీడీఓ పద్మ నళిని, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు, అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కష్టపడి చదవాలి ..



విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యసాధనకు కష్ట పడి చదవాలని స్థానిక సంస్థల జిల్లా అదన కలెక్టర్ మయాంక్ మిత్తల్ సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. ఒక గదిలోకి వెళ్ళి డిజిటల్ పాఠ్యాంశాల బోధనను పర్యవేక్షించారు. స్వయంగా అదనపు కలెక్టరే బోర్డుపై అక్షాంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతర పాఠశాల వంటగదిని, విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారాన్ని, మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, జిసిడిఓ పద్మనళిని, పాఠశాల హెచ్ ఎం, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో వివిధ ప్రభుత్వ వసతి గృహాల్లో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగస్తులకు పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచన మేరకు.. డీఎంహెచ్ఓ డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి ఆదేశాల మేరకు .. గురువారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు సగరి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గురుకుల, కేజీబీవీ ల వసతి గృహాలలో పనులు చేస్తున్న వంట మనుషులు, అటెండర్లు, సిపర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున్ ఎంఎల్ హెచ్పి, డాక్టర్ శిరీష ఎంఎల్ హెచ్పి, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పట్టణ వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు సగరి తెలిపారు.

నది ఉధృతిని పరిశీలించిన తహసీల్దార్



నవ తెలంగాణ - క్రిష్ణా

మండలంలో ప్రవహిస్తున్న కృష్ణానది ఉధృతిని తహసీల్దార్ గురువారం పరిశీలించారు, ఈ సందర్భంగా కృష్ణానదికి ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి దాదాపుగా 3 లక్షల క్యూసెక్కుల నీరు వదిలిన సందర్భంగా నది ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశముందన్నారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఎప్పుడూ నదిలో నీటి ప్రవాహం పెరుగుతుందో తెలియదని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఆయనతో పాటు ఆర్. అమర్నాథ్ రెడ్డి ఉన్నారు.

ఉద్యానవన పంటల సాగుపై అవగాహన



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలో జిల్లా ఉద్యానవ వారి ఆధ్వర్యంలో ఉద్యానవ పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామంలో ఆసక్తి గాల ఉన్న రైతులకు ఆయిల్ పామ్ సాగు చేయడానికి తీసుకోవాల్సిన సూచనలు , మెళుకువలపై జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి సాయిబాబా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మెంటెనెన్స్ ఆఫీసర్ పి అజీజ్ .ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ వ్యవసాయ శాఖ ఏఈఓ రజిత తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యేకు ఘన నివాళి

నవ తెలంగాణ - ఊట్కూర్/మరికల్

తిలేర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే , మాజీ డీసీసీబీ చైర్మన్ స్వర్గీయ కే. వీరారెడ్డి 77వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊట్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మార్పి ఎమ్మెల్యే కే. వీర రెడ్డి ఆశయాల సాధన కోసం పనిచేస్తామన్నారు. అలాగే మరికల్ మండల కేంద్రంలో అమరచింత మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి 77వ జయంతి వేడుకలు మరికల్ పట్టణంలో ఇందిరాగాంధీ చౌరస్తా లో జిల్లా డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వీరారెడ్డి చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెళగొంది వీరన్న, గొల్ల కృష్ణయ్య, అంజిల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎల్.రాములు, గోవర్ధన్, బొంత మొగిలి, సూరిటీ చెన్నప్ప, గొల్ల విజయ్ , కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 57.44 ఎకరాల భూమి సేకరణ పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన డబ్బులు సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు నారాయణపేట పరిధిలో ఉన్నాయని తెలిపారు. జూరాల డ్యాం పునరావాస కేంద్రాల ప్రాంతాలైన మక్తల్ మండలంలోని అనుగొండ అంకెన్ పల్లి, ధాదన్ పల్లి భూసేకరణ కు సంబంధించి డబ్బులు త్వరలోనే వచ్చే ఆస్కారం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్ఈ బాలరాజు, ఈ ఈ బ్రహ్మానంద, సంజీవప్రసాద్ డీఈఈ, ఏఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్

నవతెలంగాణ - నారాయణపేట

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) కార్యకర్తలు నిరంతరంగా పోరాడాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్‌లో జరిగిన కార్య కర్త ముఖ్య కార్యకర్తల సమావేశానికి అయన హాజరై ప్రసంగించారు. షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులు త్వరగా ప్రారంభించి రైతులకు సాగు నీరు అందించాలని అన్నారు .కేంద్ర బడ్జెట్ లో సంపన్నులకే మేలు కలిగిస్తున్నదని ఉన్నారు. గ్రామీణ ఉపాధి పథకానికి





నిధులు కోత పెట్టడం, ప్రజా వైద్యాన్ని ప్రజా పంపిణీ, నిర్లక్ష్యం చేయడం నిరుద్యోగ సమస్య పై సమగ్రమైన విధానం లేకపోవడం ఈ బడ్జెట్లో లోపాలు కనబడు తున్నాయని అన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి ప్రసంగించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రామ్, పుంజనూర్ ఆంజనే యులు ,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జోషి, బాలప్ప కాశప్ప శివ కుమార్, దస్తప్ప భీంశప్ప, నర్సిములు, శంకర్ పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటు పడిన నిందితుడి అరెస్ట్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మక్తల్, మరికల్, నారాయణపేట లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఒంటిగంట నుంచి నాలుగు గంటల మధ్యలో దొంగతనాలు చేసి దొరికిన సొమ్ముతో జల్సాలు చేస్తూ, పేకాట ఆడుతూ, షార్ట్ ఫిలిం తీస్తూ, డబ్బులు అయిపోయాక మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు పోలాకి అప్పలనాయుడు అలియాస్ నాయుడు (43) వృత్తి కారు డ్రైవింగ్, చేవనపేట గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిందితుడి వివరాలు గురువారంజిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నిందితుడు 4-5-2024 న మరికల్లో, నారాయణపేటలో 7-7-2024, 8-7-2024 తేదీన మక్తల్లో మండలంలోని సంఘం బండ ద్వారకా నగర్ లో అర్ధరాత్రి చోరికి పాల్పడ్డాడు. నిందితుడు దొంగతనాలు చేయడానికి ఇంట్లోని చిన్నచిన్న వస్తువులను ఉపయోగిస్తూ తాళాలను సులువుగా ఓపెన్ చేస్తూ చోరీలకు పాల్పడేవాడని తెలిపారు. గురువారం ఉదయం మక్తల్ శివారులో వాహనాల తనిఖీల్లో నిందితుడిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుడు దొంగతనాలకు పేరు మోసిన నేరస్థుడు అని, ఆయన గతంలో హైదరాబాదు, రాచకొండ, సైబరాబాద్ ప్రాంతాల్లో పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా జైల్లో శిక్ష అనుభవించి 2021లో జైల్ నుంచి బయటికి వచ్చిన తర్వాత మళ్లీ చోరీలకు పాల్పడుతూ ఐదు నెలల వ్యవధిలో మక్తల్, మరికల్, నారాయణపేటలో పట్టణాల్లో 6 చోరీలు చేసి భారీగా బంగారం, వెండి ఆభరణాలు, కొంత నగదు దోచుకెళ్లినట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ 6 కేసులలో 75.1 తులాల బంగారం, 35 తులాల వెండి వస్తువులు, (4,00,000) నాలుగు లక్షల నగదు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. డీఎస్పీ ఎన్.లింగయ్య పర్యవేక్షణలో దొంగతనాల కేసుల్లో నేరస్తుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన మక్తల్, మరికల్ సీఐలు చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, మురళి, కానిస్టేబుల్స్ రవీంద్రనాథ్, తిరుపతి రెడ్డి నరేష్ యాదవ్, అశోక్ కుమార్, శ్రీకాంత్ ఐటికోర్ శ్రీనివాసులు లను ఎస్పీ అభినందించి రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి నెట్బాల్ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



నవ తెలంగాణ - ధన్వాడ

ఈ నెల 25 నుంచి 28 వరకు హర్యానా రాష్ట్రంలోని బాలాజీ సీనియర్ సెక్టార్ స్కూల్ ఖరక్ భవానీలో జరిగే 42వ సీనియర్ మహిళా, పురుషుల జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థి కిషన్ నాయక్ ఎంపికైనట్లు నెట్‌బాల్ అకాడమీ కోచ్‌డాక్టర్. రామ్మోహన్ గౌడ్ , నెట్ బాల్ అకాడమీ చైర్మన్ రాజారాంలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.కొండాపూర్ గిరిజన గురుకులంలో పదవ తరగతి వరకు చదివి ప్రస్తుతం గిరిజన ఐఐటి రాజేంద్ర నగర్‌లో బైపీసీ మొదటి సంవత్సరంలో చదువుతున్నట్లు పేర్కొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన

నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. షీ టీం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వైదిక పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా మాట్లాడుతూ విద్యార్థులకు షీ టీమ్ విధులపై , చదువుపై శ్రద్ధ భవిష్యత్తులో ఉన్నత చదువులు, క్రీడలు తదితర అంశాలపైన అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాలో ఎక్కువసేపు కాలక్షేపం కాలక్షేపన చేయకుండా పిల్లలు బాగా చదవాలని, సోషల్ మీడియాలో ఎక్కువసేపు ఉన్న పిల్లలు చదువుపై కాన్సెంట్రేట్ చేయలేరుఅని భవిష్యత్తులో నష్టపోయే అవకాశ ఉంది, అలాగే అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు తప్పవు అని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ గాని అమ్మాయిలను ఫాలో అవ్వడం గాని అమ్మాయిలతో అసభ్యంగా మాట్లాడిన వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన చేతుల ద్వారా గాని కంటిచూపుతో గాని సైగలు చేసిన చట్టరిత్త నేరమని అన్నారు. ఇట్టి విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అత్యవసర సమయంలో జిల్లా షీ టీమ్ నంబరు 8712670398 కాల్ చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసైబర్ క్రైమ్ జరిగినట్లయితే డబ్బు రూపకంగా నష్టపోయినట్లయితే వెంటనే 1930 కాల్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యా యులు , షీ టీం పోలీసులు బాలరాజ్, సమిన, చెన్నయ్య , విద్యార్థినులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని.. మహిళ మృతి



నవ తెలంగాణ - క్రిష్ణా

కారును ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని కూస్నీ గ్రామం శివారులోని 150వ జాతీయ రహదారి పై గురువారం సాయ ంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం .. కర్నాటక రాష్ట్ర ం యాదగిరి జిల్లా నుంచి రాయచూర్ జిల్లా మీదుగా వెళ్లే సోయబిన్ లోడుతో వెళుతున్నా లారీ కర్ణాటక రాష్ట్ర బళ్లారి జిల్లా కూరహట్టి సిరిగుప్ప గ్రామానికి చెందిన డా, సిద్రమ్మయ్య, భార్య విమల ఇద్దరు ఫోర్డ్ కార్ నెంబర్ కె ఏ 34ఎహెచ్ 0049గల కారులో రాయచూర్ మీదుగా యాదగిరి వైపు వెళుతున్న కార్‌ను లారీ ఢీకొంది. దీతో కార్ ముందు భాగం పొలాల్లో దూకువెళ్లింది.దీంతో డ్రైవర్ సీటు పక్కనా ఉన్నా భార్య విమల(58) అక్కడిక్కడే మృతి చెందింది. స్థానికులు పోలీసలకు సమాచారం అందించగా వెంటనే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని కారులో చిక్కు కున్నా భార్య, భర్తలను కారు నుంచి బయటి తీశారు. తీవ్రంగా గాయాలైన భర్త, మృతి చెందిన భార్య అంబులెన్సు ద్వారా కర్ణాటక రాష్ట్ర రాయచూర్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ అస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన కుటుంబ సభ్యులు ఎవరు ఇంకా రాలేదని వచ్చిన తర్వాత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ నవీద్ తెలిపారు.

'పది' విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండలం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గతంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన మేడిశెట్టి రాంప్రకాష్ గుప్తా తన సొంత ఖర్చులతో పదవ తరగతిలో 9.8, 10/10 మార్కులు వచ్చిన విద్యార్థులకు మేడిశెట్టి అవార్డులు అందజేయడం జరుగుతుంది. గురువారం మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో మేడిశెట్టి అవార్డు కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు బోర్డ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 2012 సంవత్సరం నుంచి మరికల్ మండలంలోని అన్ని గ్రామాలలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9.0 జీపీఏ కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ఒక్కొక్క పాఠశాల నుంచి పదిమందికి మాత్రమే వెండి పథకాలు బహుకరించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. 9.0 కన్నా ఎక్కువ సాధించిన విద్యార్థులు 63 మంది 10.10 జీపీఏ సాధించిన విద్యార్థులు 9 మందికి ఈ వెండి పతకం, ఐదువేల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై మురళి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. తదుపరి కమిటీ సభ్యులు ఎస్ఐని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి రాంప్రకాష్ గుప్తా, జీ. రాజేష్ యాదవ్, ఎం. వెంకట్రాములు, మరికల్ యువక మండలి అధ్యక్షులు పీ.రవి కిరణ్ వివిధ పాఠశాలల నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, కే.రఘు, కే.రవి, సహాయ కార్యదర్శులు పీ.రవి కిరణ్, జి.చెన్నయ్య, కే.రాజు, కే.నిఖిల్, జి.నరేష్ కోశాధికారి మేడిశెట్టి పవన్ కుమార్ గుప్తా, ,విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రాయల చంద్రశేఖర్ అడుగుజాడల్లో నడుద్దాం

• సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు బీ.రాము

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో రాయల చంద్రశేఖర్ సంతాప సభ గురువారం నిర్వహించారు. రాయల చంద్రశేఖర్ అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు బీ.రాము హాజరై మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏఐ పీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తూ తేదీ 16-7-2024 నా ట్రైన్ యాక్సిడెంట్ లో మరణించడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఆయన మరణం పార్టీకి రైతన్న ఉద్యమానికి తీరని లోటని, కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న అతని ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఆటుపోట్లు మధ్య, సిద్ధాంత వైరుధ్యాల మధ్య రాటుదేలిన మనిషి ఎన్నో నిర్బంధాలను జైళ్లను ధిక్కరించి ఉద్యమ జెండాను భుజానమోసిన విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 68 సంవత్సరాల వయసులో అకాల మరణం పొందడం విషాదకరం, బాధాకరమన్నారు. రాయల చంద్రశేఖర్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన గోపాల కృష్ణయ్య రాం బాయమ్మ గారల నాలుగవ పుత్రుడు ముగ్గురు అన్నలు ఒక అక్క ముగ్గురు చెల్లెలు చంద్రశేఖర్ తో సహా నలుగురు అన్నదమ్ములు ఉన్నారన్నారు. చంద్రశేఖర్ 13-2-1957 తేదీన పిండి పోల్ గ్రామంలో జన్మించాడని , ఆయన మరణించే నాటికి 68 సంవత్సరాల వయసు తను ఇంటర్ మీడియట్ చదువుతున్నప్పుడే తన పెద్దన్న రాయల వెంకట నారాయణ అన్న రాయల సుభాష్ చంద్రబోస్ ఉద్యమ నేపథ్యంతో వారి స్ఫూర్తితో విప్లవోద్యమంలో రాజకీయంలోకి ప్రవేశించాడు. డిగ్రీ ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజెఎన్ఆర్ కళాశాలలో చదువుతున్నప్పుడు పీడీఎస్‌యూ నాయకుడిగా విద్యార్థి సంఘం నాయకుడిగా ఎదిగాడని తెలిపారు. ఆ క్రమంలోనే కళాశాల ఎన్నికల్లో 1973 -74 ప్రాంతంలో విద్యార్థి సంఘం సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత 1975 ఎమర్జెన్సీ నాటికి చదువు వదిలేసి విప్లవోద్యమ నిర్మాణం కోసం పార్టీ నిర్మాణం కోసం ఇల్లెందు ఖమ్మం కొత్తగూడెం పాల్వంచ హైదరాబాద్, వరంగల్



ఆంధ్రప్రదేశ్, ప్రాంతాల్లో పనిచేస్తూ పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన వ్యక్తి రాయల చంద్రశేఖర్ అన్నారు. రాయల చంద్రశేఖర్ 50 ఏండ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పది. ఆచరణీయమైనదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, ఎం. సలీం, కాశేశ్వర్, యాదగిరి, కిరణ్, బోయిన్పల్లి రాము, పార్టీ డివిజన్ నాయకులు, బీ. నరసింహ, భగవంతు, ప్రశాంత్, కొండ నరసింహులు, చెన్నారెడ్డి, బాలకృష్ణ, నారాయణ, ఏ. నరసింహ, అరుణోదయ కృష్ణ, రాములు, సౌజన్య, సునీత, జయ, మంజుల, కెంచనా రాయణ, కృష్ణయ్య, హాజీ మలాంగ్, వెంకట్రా ములు, ఉదయ్, సాయి, వెంకటేష్, చెన్నప్ప, రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ - గద్వాల
శుక్రవారం | జులై 26, 2024 | www.navatelangana.com

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

• అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

14 సంవత్సరాల లోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు హెచ్చరించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని తన ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆపరేషన్ ముస్కాన్ జులై 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగు తుందన్నారు. బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయముతో పని చేయాలన్నారు. ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసీపీఓలను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిర, చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, సిడిపిఓలు, ఎన్.జీ.ఓలు , చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేర్ లేక ఆరు నెలల నుంచి ఇబ్బందులు

నవ తెలంగాణ - ఉండవల్లి

మండలంలో ఆరు నెలల నుంచి సర్వేరు లేకపోవడం వలన భూ సమస్యల పరిష్కారం కొరకు రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రైతులు అయ్యన్న మద్దిలేటి తదితరులు తెలిపారు. సర్వేర్ చేయాలని ప్రభుత్వం నిబంధనలు మేరకు చలానాల కట్టిన సర్వేరు లేకపోవడంతో ఇక్కడ సమస్యలు ఎక్కడ ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలోని రైతులు సుమారు 70 మంది రైతులు భూ సమస్యల కోసం సర్వేరు చేయాలని దరఖాస్తులు సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే సర్వేర్ ని ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరించాలని ఉన్నతాధికారులను రైతులు కోరుతున్నారు. ఉండవెల్లి తహసిల్దార్ సలాముద్దీన్ మాట్లాడుతూ సర్వేరు లేకపోవడం వలన భూ సమస్యలు పరిష్కరించడం ఇబ్బందిగా మారిందని. కొత్తగా సర్వేరు వచ్చే అవకాశాలు ఉన్నాయని వచ్చినంతరం పరిష్కరించేందుకు ఆ వీలుగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సర్వేరు గారు సెలవులో ఉన్నట్లు వారు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలం గంగన్‌పల్లి గ్రామానికి చెందిన గిర్నీ జంగిలమ్మ వ్యవసాయ పొలం వద్ద పనిలో నిమగ్నమై విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. కొండాపురం గ్రామానికి చెందిన వడ్డె గోవింద్ కుమారుడు నర్సింహులు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. అలాగే కొండా పురం గ్రామానికి చెందిన వడ్డె సవారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత ఆయా గ్రామాలకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు బాధిత కుటుంబ సభ్యులకు త్వరగా నష్టపరిహారం అందేలా కృషి చేయాలని సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, జమ్మిచేడు ఆనంద్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కుర్వ శ్రీనివాసులు, నరేష్, నరం రంగారెడ్డి, వడ్డె వెంకట్రాములు, బీ.మహానంది రెడ్డి, గంగన్‌పల్లి చిన్న నర్సింహులు, నందిన్నె వెంకటేష్, రాఘవేంద్ర, ఆంజనేయులు, రామన్ గౌడ్, బంగి నవీన్, కావలి జయన్న, గడ్డమిద్ది ఆంజనప్ప, పల్లెన్న తదితరులు ఉన్నారు.

ఆడుకుంటున్న రెండేళ్ల బాలుడి పై వీధి కుక్కల దాడీ..

• బాలుడికి గాయాలు



నవతెలంగాణ - అయిజ

జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. కుక్కలు గాయపర్చిన ఘటన కర్నూల్ చౌరస్తాలో మాధవి, భీమేశ్వర్‌రెడ్డి దంపతులకు కుమారుడు నిహాన్ రెడ్డి వారి షాపు బయట ఆడుకుంటున్న నిహాన్ రెడ్డి అనే రెండు సంవత్సరాల బాలుడిపై విచక్షణారహితంగా దాడి చేశాయి. ఈ దాడిలో కరుణాకర్ తల, మొహం, శరీరంపై గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాలుడుని తల్లిదండ్రులు కర్నూల్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలను నియంత్రించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తమ సమస్య పట్టనట్లు వ్యవహరించారని వారి నిర్లక్ష్యం కారణంగా తమ కుమారుడు వీధి కుక్కల దాడిలో గాయపడ్డాడని కరుణాకర్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా వీధి కుక్కలను నియంత్రించి వాటి బారి నుంచి తమ పిల్లలను కాపాడాలని బాధిత తల్లిదండ్రులు వేడుకున్నారు.

మున్సిపల్ కమిషనర్ వివరణ..



ఐజ మండల కేంద్రంలో వరుసగా చిన్నారులపై జరుగుతున్న కుక్కల దాడిని ఖండిస్తూ భారత్ టుడే వివరణ కోరగా..మీడియాతో మున్సిపల్ కమిషనర్ సత్యబాబు.మాట్లాడుతూ ఐజ మున్సిపల్ కమిషనర్ కుక్కల జనాభా నియంత్రణకు వరకు (ఏ.బీ.సీ) అనిమల్ బర్త్ కంట్రోల్ గద్వాల్ వారితో అగ్రిమెంట్ చేసుకోవడమైంది. వీటి ద్వారా కుక్కల పునరుత్పత్తిని నిరోధించవచ్చు. కుక్కల దాడులను నుండి చిన్నారులను కాపాడే దిశగా ప్రయత్నాలు జరుపుతున్నాము.అదేవిధంగా పట్టణంలోని చికెన్ సెంటర్లు, వారి వద్ద ఉన్న వేస్టేజ్ ను విరివిగా రోడ్లపై వేయకుండా వాటి కోసం ప్రత్యేకంగా ఏజెన్సీ ఏర్పాటు చేసి టెండర్లు పిలిచి వారి వద్దకే వెళ్లి వేస్టేజ్ ను తీసుకొచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. కుక్కల దాడులు నిరోధించడానికి మా వంతు కృషిగా అన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు కూడా తమవంతుగా పిల్లలను పరిరక్షిస్తూ ఉండాలని వారి పర్యవేక్షణలో ఉండేలా చూసుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

• టీబీ నోడల్ ఆఫీసర్ జయప్రకాష్

నవతెలంగాణ-ఉండవెల్లి

తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నదని ఆశా కార్యకర్తలు అంగన్వాడీలు వైద్య సిబ్బంది ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని టిబి మోడల్ ఆఫీసర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో కొనసాగింది. గురువారం నాడు అల్లంపూర్ నియోజకవర్గం లోని రాజోలి ఉండవెల్లి వడ్డేపల్లి మండలాల్లోని ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాని పైన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కృష్ణ తుంగభద్ర నదుల ప్రమా ప్రాంతాల్లోని ప్రజలు వేడి చేసి చల్లార్చనీర్నే తీసుకోవాలని వారు సూచించారు. మూ రికి కుంటలు నిలువ లేకుండా చూడాలని గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికుల ద్వారా పరిసరాలు దృష్టి కేంద్రీకరించి అపరిశుభ్రత లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల అంగన్వాడీలు కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం

- ఎక్కడి సమస్యలు అక్కడే..
- పట్టించుకోని స్థానిక అధికారులు
- ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలు
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్





నవతెలంగాణ - ఉండవల్లి

మండలంలోని అన్నీ గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా. అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలు అమలు చేయడంలో మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండి లేక ఉదయం ఎనిమిది గంటలకు గ్రామాల్లో చెత్త సేకరణ కాలనీలు శుభ్రం నీటి ట్యాంకులు శుభ్రపరచడం నీటి సరఫరా వీధిలైట్లు వెలిగించడం క్రిమిసంహారక మందులు చల్లడం, హరితహారం మొక్కలు గ్రామాల్లో జననం మరణ ధ్రువీ కరణ పత్రాలు జారీ తదితర వంటి సమస్యలు పంచాయతీ కార్యదర్శి చూసుకోవాల్సిన ఉంది. అయితే పంచాయతీ కార్యదర్శులు ఎప్పుడు విధులకు హాజరవుతారో.. ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితులు దాపురించాయని స్థానికులు పేర్కొంటున్నారు. సెలవులు పెట్టకుండానే డ్యూటీలకు రాకుండానే వచ్చినప్పుడు రిజిస్టర్ అంతా నమోదు చేసుకొని పూర్తిగా విధులకు హాజరవుతున్నట్లు రికార్డులు నమోదు చేసుకోవడం పరిపాటిగా మారింది. పంచాయతీ కార్యదర్శులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ గ్రామాల్లో డ్రైనేజీల్లో మురుగు, కాలనీలలో అపరిశుభ్రత, దోమల నివారణ చర్యలు వంటివి చేపట్టకపోవడంతో గ్రా మాలు అపరిశుభ్రంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. సమస్యలు పరిష్కరించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. నిధులు రావడంలేదని మేము ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్న పరిస్థితి. మండలస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శి స్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామా ల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలంలోని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.



అపరిశుభ్రంగా గ్రామాలు...

వర్షా కాలం కావడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య లోపించిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ కార్మికులున్న పని చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీలో రికార్డులను నమోదు చేయాలి రోజువారీగా రికార్డులు చేయాల్సి ఉండగా ఆయన వచ్చినప్పుడు రికార్డ్ చేసుకుని మోసగిస్తున్నారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలోనూ ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. మట్టి మిద్దెలు గుడిసెల్లో కాపురం ఉన్న వాళ్లకు ఆశ్రయం కల్పించే బాధ్యత పంచాయతీ కార్యదర్శిపై ఉన్న అటువంటి చర్యలు నిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు అప్రమత్తంగా చేసే బాధ్యత ఉన్న పట్టించుకోవడం లేదనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. వర్షాకాలంలోనూ రెగ్యులర్గా పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి ప్రజలతో మమేకమై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. పంచాయతీ కార్యదర్శులు పరిశుభ్రతకు చెత్త సేకరణలో టాక్టరు తదితర బిల్లులు చేసుకొని స్వాహా చేస్తున్నారని సమాచారం. గ్రామాల్లోని దోమలు, ఈగలు వ్యాప్తి చెంది నిత్యం అనారోగ్యాల పాలవుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శులకు నెలనెలా మండల కేంద్రంలో సమావేశాలు ఏర్పాటు చేసిన మార్పు రావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతినెల మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు గ్రామాల్లో లీకేజీలు నీటి ట్యాంకర్లను శుభ్రం చేయడం డ్రైనేజీలు శుభ్రపర్చడం తదితర సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని విచారించి తెలిపిన పంచాయతీ కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. కలెక్టర్ ఆదేశాలు పూర్తిస్థాయిల అమలు చేయాలని మండలస్థాయి అధికారులు తెలిపిన పట్టించుకోవడం లేదని విమర్శలు లేకపోలేదు.

పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి..

గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలపై పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలి. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో డ్రైనేజీలు లీకేజీలు ట్యాంకర్లను ను శుభ్రం చేయడం, మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలి. మొక్కలు నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ఇచ్చిన టార్గెట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.

– పద్మావతమ్మ, ఎంపీఓ.

నిధుల కేటాయింపులో స్పష్టత లేదు

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2,91,191 కోట్ల బడ్జెకట్‌లో నిధుల కేటాయింపుకు సంబంధించి స్పష్టమైన విధి విధానాలు రూపొందించకపోవడం వల్ల బడ్జెట్ అస్పష్టంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగునంగా బడ్జెట్ రూపకల్పన జరగలేదని ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు పథకాల అమలకు సంబంధించిన కేటాయింపులు నిర్దిష్టంగా విధి విధానాలను రూపొందించలేదని విమర్శించారు. విద్యా వైద్యానికి సరిపడా నిధులు కేటాయింపు జరగలేదని, యువత ఉపాధికి సంబంధించి జిల్లాలో విజయవర్ధిని ఆయిల్ మిల్లు పున ప్రారంభం చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తారని యువత ఆశించారని కానీ ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన నెట్టెంపాడు, నెట్టెంపాడు కింద ఉన్న రిజర్వాయర్లకు సంబంధించి సామర్థ్యం పెంపు గురించి స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనలు పంపించిన వాటికి స్పందించి నిర్దిష్టంగా కేటాయింపులు జరగలేదన్నారు. ఆర్డీఎస్ ఆధునికీకరణ గురించి నిధులు కేటాయించలేదన్నారు. తుమ్మిళ్ళ ఎత్తిపోతల పథకం కింద ఉన్న మల్లమ్మ కుంట రిజర్వాయర్‌కు సంబంధించి నిధుల కేటాయింపు స్పష్టత లేదన్నారు. గత ప్రభుత్వా హయంలో రహదారులను తీవ్ర నిర్లక్ష్యం చేశారని రహదారులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడంలేదని ప్రస్తుత ప్రభుత్వమైన రహదారులకు సంబంధించి నిధుల కేటాయింపు జరుగుతుందని ఆశించామన్నారు. జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సంబంధించిన లబ్దిదారు లకు ఎంపిక జరిగిన కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎప్పుడు లబ్ధిదారు లకు అందజేస్తారో స్పష్టత ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ప్రాదిపాదించిన ఈ బడ్జెట్ అస్పష్టంగా అసమగ్రంగా ఉందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వివి.నరసింహ, ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష

• టీపీసీసీ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్



నవతెలంగాణ-ధరూర్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ధరూర్ రవి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల మోదీ ప్రభుత్వం పూర్తిగా వివక్షను ప్రదర్శించారు. కక్ష పూరితంగా వ్యవహరించారని, బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. ఈ రకంగా కక్ష పూరితంగా వ్యవహరించడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదనీ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై మంత్రివర్గ సహచరులతో కలిసి కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ విలేకరుల సమావేశంలో ధరూర్ రవి స్పందిస్తూ తెలంగాణ పట్ల ప్రదర్శించిన వివక్షపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంతో చర్చ చేపట్టి ప్రభుత్వ నిరసనను కేంద్రానికి తెలియజేస్తామన్నారు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం భావిస్తున్నట్టు తాజా వైఖరిని బట్టి స్పష్టమవుతోందన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడుసార్లు ప్రధానమంత్రి ని కలిసి కోరారు.. వివక్ష లేని, వివాదాలు లేని, కేంద్రం, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కలిగి అభివృద్ధికి సహకరించాలని కోరితే.. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధిం చారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కేటాయింపులపై తమకెలాం టి అభ్యంతరాలు లేవని, విభజన చట్టంలో పొందుపరిచిన మేరకు ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించినప్పుడు అదే చట్టంలో పేర్కొన్న తెలం గాణ అంశాలపై ఎందుకు వివక్ష చూపించారు? ఎందుకు నిధులు కేటాయించ లేదు? దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోంది. ఆ వివక్షపై దక్షిణాది రాష్ట్రాలతో కలిసి పోరాటం చేస్తాం. కలిసొచ్చే ప్రభుత్వాలతో మా వైఖరిని కేంద్రానికి స్పష్టంగా చెబుతామన్నారు. తెలంగాణకు ప్రధానంగా బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీకి నిధులు, ఐఐఎం ఏర్పాటు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు నిధులు, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, వరంగల్ ఎయిర్‌పోర్ట్, మరుగున పడిన ఐటీఐఆర్ ప్రాజెక్టు పునరుద్ధరణ, రైతులకు ప్రత్యేక కార్యాచరణ, వైద్య ఆరోగ్యం, విద్య, ఉపాధి కల్పనలో తెలంగాణకు ఏవీ ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని ఈ వైఖరి ఏమాత్రం సమంజసం కాదని, మా నిరసనను కేంద్రా నికి తెలియజేస్తామని పేర్కొన్నారు.

రెండు గ్రామాలలో భారీ చోరీ

నవతెలంగాణ-ఊట్కూర్

దాదాపు లక్ష పదివేల నగదు, 2.5 తులాల బంగారం, 50 తులాల వెండి చోరీకి గురైన సంఘటన మండలంలోని చిన్న పొర్ల, పెద్ద పొర్ల గ్రామాలలో గురువారం చోటుచేసుకుంది. గ్రామాల బాధితుల కథనం ప్రకారం .. మండల పరిధిలోని పెద్ద పొర్ల గ్రామానికి చెందిన సుమనోల శాంతమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వ ద్వారా రుణమాఫీ రావడంతో దాదాపు ఉదయం 11 గంటలకు ఇంటికి తాళం వేసి చిన్నపొర్ల గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంకు వెళ్లారు. జనాలు ఎక్కువగా ఉండడంతో సాయంత్రం వరకు బ్యాంక్ దగ్గర ఉంచి పని పూర్తి చేసుకుని తిరిగి ఇంటికి రాగా ఇంటి తాళం పగలగొట్టి ఉండడానికి గుర్తించి ఇంట్లో వెళ్లి బీరువా సైతం తెరిచి ఉంది. దీంతో బీరువాను పరిశీలించగా బీరువాలో ఉన్న రూ.90వేల నగదు, రెండు తులాల బంగారం ఆభరణాలు కనిపించకపో వడంతో చుట్టుపక్కల వారికి చెప్పగా వారు సమాచారం ఇచ్చారు. మరోపక్క చిన్న పొర్ల గ్రామంలోని చెవిటి బాలప్ప కుటుంబ సభ్యులు సైతం ఇంటికి తాళం వేసి అందరూ పొలం పనులకు వెళ్లారు.

మళ్లీ మధ్యాహ్నం బాలప్ప కుమారుడు ఇంటికి వచ్చి డీఏపీ బస్తా తీసుకెళ్లడం జరిగింది. పొలం పనులు ముగించుకుని సాయంత్రం కుటుంబ సభ్యులు ఇంటికి రాగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. రెండు గదులకు వేసిన తాళం పగలగొట్టడం తో పాటు బీరువా తెరిచి ఉండడాన్ని గమనించి పరిశీలించగా బీరువాలో ఉన్న రూ.20వేల నగదు అర్ధ తులం బంగారంతో పాటు 50 తులాల వెండి ఆభరణాలు కనిపించకపోయాయి.

ఈ విషయం గ్రామస్తులకు దృష్టికి తీసుకుని వెళ్లగా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సాయంత్రం ఇన్చార్జి ఎస్ఐ గ్రామాలను సందర్శించి చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించి అనంతరం క్లూస్ టీం కు సమాచారం ఇవ్వడంతో క్లూస్ టీం బృందం సభ్యులు చోరీ జరిగిన ఇండ్లను సందర్శించి ఫింగర్ ప్రింట్ సేకరించారు.

ఈ విషయంపై ఎస్ఐని వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు.

ఏసీబీకి చిక్కిన సర్వేయర్ బాలరాజు



మక్తల్ : మక్తల్ పట్టణానికి చెందిన గాసం వెంకటేష్ సంబంధించిన భూముల విభజనలో సర్వే నెంబర్ 107.121లలో 17ఎకరాల భూమిలో నలుగురు భాగస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వాటికి సంబంధించిన సరిహద్దులు నిర్ణయించేందుకు ఏప్రిల్ 22న మీ సేవలో డబ్బులు చెల్లించి సర్వే చేయమని బాలరాజుకు అప్లికేషన్ చేయగా జూన్ 26న స్పాట్ కు వెళ్లి హద్దులు నిర్ణయించేందుకు సర్వే చేయగా మళ్లీ అద్దులు నిర్ణయించేందుకు తర్వాత వస్తా అని చెప్పారు. ఇప్పటికి రాకపోవడంతో ఈ నెల 6న కార్యాలయానికి వచ్చి సర్వే చేయమని కోరగా.. రూ. 12,000 డిమాండ్ చేయగా అందులో మూడు వేలు ఇచ్చి ఇంకా రూ.9000 ఇచ్చేంతవరకు రానని చెప్పడంతో ఈ విషయాన్ని యాంటీ కరప్షన్ కి తెలియపరిచారు. దీంతో వారి సూచనల మేరకు గురువారం సాయంత్రం మిగతా తొమ్మిది వేలు తహసీల్దార్ కార్యాలయంలో ఇస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకోవడం జరిగింది. ఈ దాడులలో శ్రావణ కృష్ణ గౌడ్, డీఎస్పీ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని ఇన్‌స్పెక్టర్ లింగయ్య, ఆరు గురు సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

• పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాష



నవతెలంగాణ-గట్టు

విద్యా రంగానికి అతి తక్కువ నిధులు 7.31శాతం మాత్రమే కేటాయిం చడం అంటే ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేయడమేనని, విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నేడే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యారంగాన్ని బడ్జెట్లో కేటాయింపులు చాలా వివక్ష చూపారు. (21.292) కోట్లు అతి తక్కువ నిధులు విద్యారంగం మొత్తం నిర్వీర్యమైందని గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విద్యారంగాన్ని వివక్ష చూపుతున్నారని అన్నారు ప్రజలు అధికారమిస్తే ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని విద్యారంగాన్ని బడ్జెట్లో 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చారు కానీ బడ్జెట్ కేటాయించలేదు కొత్తగా పాఠశాలలు కళాశాలలు విశ్వవిద్యాలయాలు ఇంజనీరింగ్ మెడికల్ పాలిటెక్నికల్ కళాశాలలు లేవని ఉన్నవాటి సమస్యలు గాలికి వదిలేసిందని అర్థమవుతుంది స్కాలర్షిప్ ఫీజు రీమార్చ్మెంట్ గురుకులాల సంక్షేమ వసతులు గృహాలు సొంత భవనాలు మెస్సు బకాయిలు మౌలిక సదుపాయాలు కొరకు ఏమాత్రం సరిపోయే పరిస్థితి లేదు. కేటాయించిన కొద్దిపాటి నిధులు అధ్యాపకులు ఉపాధ్యాయులకు ప్రొఫెసర్ జీతాలకు సరిపోతాయి విశ్వవిద్యాల యాలు అభివృద్ధి కేవలం 500 కోట్లు కేటాయించడం విడ్డూరం ఈ నిధులతో ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేయడం సాధ్యం కాదు గత పాలకుల ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యను ప్రోత్సహిం చారు. ఇప్పుడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 30శాతం నిధులు కేటాయిస్తే తప్ప ఇంతవరకు విద్యను జరిగిన నష్టం సరి చేయ లేము అందుకే ప్రస్తుతం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారం గానికి అతి తక్కువ నిధులు కేటాయిం చడం ఏమాత్రం సరిపోవు కావున విద్యారం గానికి 30శాతం నిధులు కేటాయించాలని కోరారు.